www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 107 | హైదరాబాద్ | శనివారం | 05-07-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## ఈడీ విచారణపై స్పందించిన నిర్మాత అల్లు అరవింద్

**సిద్ధిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణపై సినీ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. "2017లో ఒక మైనర్ వాటాదారుడిగా ఉన్న ఓ ప్రాపర్టీ కొనుగోలు చేశా. దానిపై ఈడీ సమస్య ఉంది. మైనర్ వాటాదారుడు బ్యాంకు రుణం తీసుకుని చెల్లించలేదు. అకౌంట్స్ బుక్‌లో నా పేరు ఉండటం వల్ల ఈడీ విచారణకు పిలిచింది. బాధ్యత గల పౌరుడిగా విచారణకు హాజరై వివరణ ఇచ్చాను"అని తెలిపారు.



# హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం



- హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి సభ
- ప్రధాని మోదీ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు
- మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి
- దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణ త్యాగం చేసిందని గుర్తుచేశారు

**హైదరాబాద్ జూలై 04 (సిద్దిపేట పవర్):**

ఆపరేషన్ సిందూర్‌కు రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మధ్యలోనే నిలిపివేశారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పాకిస్థాన్‌తో యుద్ధానికి తాము మద్దతు ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన 'కాంగ్రెస్ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఖర్గే ప్రసంగిస్తూ, ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించిన ప్రధానమంత్రికి మంటల్లో కాలుతున్న మణిపూర్‌ను సందర్శించడానికి సమయం లేకపోవడం విచారకరమని అన్నారు. మణిపూర్ మన దేశంలో భాగం కాదా అని ప్రశ్నించిన ఆయన, అక్కడి ప్రజల బాధలను

మిగతా 2వ పేజీలో

# ఒక్క సీటు తగ్గినా కాళ్లు మొక్కి తప్పుకుంటాను

- కేసీఆర్, మోదీలు చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్
- తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం
- వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం
- ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి
- మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనకు చరమగీతం పాడామన్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నారని, పాలన నిలకడగా సాగుతోందని వ్యాఖ్య



2

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

- రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ
- ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని మండిపాటు
- ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య



2

## గోదావరి నీళ్లను దోపిడి చేస్తామంటే చూస్తూ ఊరుకుంటామా..?

- 20 ఏళ్ల క్రితమే ఆంధ్రప్రదేశ్ అక్రమ ప్రాజెక్టులపై పోరాటం ప్రారంభించాం..
- పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల ప్రాజెక్టులకు వ్యతిరేకంగా రాజీనామా చేశాం..
- తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీసే ఏ కుట్రనైనా బీఆర్ఎస్ క్షమించదు: హరీష్ రావు



2

## పార్టీని వీడినా నష్టం లేదు

- తెలంగాణ బీజేపీలో అసమ్మతి నేతలపై రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్ర వ్యాఖ్యలు
- పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరిక
- పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా పెద్ద నష్టమేమీ ఉండదని స్పష్టం
- జనసంఘ్ వ్యవస్థాపకుడినే సస్పెండ్ చేశామని గుర్తు చేసిన వైనం



**హైదరాబాద్ జూలై 04 (సిద్దిపేట పవర్):**

తెలంగాణ బీజేపీలో అసమ్మతి స్వరాలపై ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తీవ్రంగా స్పందించారు. పార్టీలో క్రమశిక్షణకు కట్టుబడి ఉండాల్సిందేనని, నిబంధనలు పాటించకుంటే ఎంతటి నాయకుడిపై అయినా చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోమని ఆయన గట్టిగా హెచ్చరించారు. పార్టీ నుంచి ఎవరు వెళ్లిపోయినా

మిగతా 2వ పేజీలో

## 2026 ఆగస్టులోపే నక్సల్స్ ను తుడిచిపెట్టేస్తాం..

- చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్ర్య కోసం ప్రాణాలు వదిలారు..
- ల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది..
- 2026 ఆగస్టులోపే నక్సల్స్ ను తుడిచిపెట్టేస్తాం: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



2

## మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

- గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- రాష్ట్రంలో మళ్లీ 90 సీట్లతో అధికారంలోకి వస్తామని ధీమా
- సామాజిక న్యాయానికి కట్టుబడి పదవుల పంపిణీ జరిగిందని వెల్లడి
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' సభ
- సభకు హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



2

# ఒక్క సీటు తగ్గినా కాళ్లు మొక్కి తప్పుకుంటాను

- కేసీఆర్, మోదీలు చర్చకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్
- తొలి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని స్పష్టం
- వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం
- ఒక్క సీటు తగ్గినా పూర్తి బాధ్యత తనదేనని వెల్లడి
- మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనకు చరమగీతం పాడామన్న ముఖ్యమంత్రి
- కాంగ్రెస్ నేతలంతా ఐక్యంగా ఉన్నారని, పాలన నిలకడగా సాగుతోందని వ్యాఖ్య



**హైదరాబాద్ జూన్ 04(సిద్దిపేట పవర్):**

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని, ఈ గణాంకాలపై చర్చకు ఎవరైనా రావొచ్చని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎవరైనా చర్చకు సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల సంఖ్యలో ఒక్కటి తగ్గినా తాను కాళ్ళు మొక్కి పదవి నుండి తప్పుకుంటానని అన్నారు.

హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సామాజిక న్యాయ సమర భేరి' సభలో ఆయన మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో పార్టీ 100 అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి తిరిగి అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఒక్క స్థానం తగ్గినా దానికి తానే పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దికాలమే ఉంటుందని విమర్శించిన వారి అంచనాలను తలకిందులు చేస్తూ, పార్టీ నాయకులంతా ఐక్యంగా ప్రజాపాలన అందిస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కేవరకు తాను విశ్రమించబోనని హామీ ఇచ్చారు.

తమ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, 18 నెలల్లోనే రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు చేసిందని రేవంత్ రెడ్డి వివరించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని, కానీ తాము 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తు చేశారు.

రైతు భరోసా విషయంలో ప్రభుత్వం విఫలమవుతుందని కొందరు ఆశించారని, కానీ వారి ఆశలు నెరవేరలేదని అన్నారు. తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలను పూర్తి చేశామని చెప్పారు. మూడు రంగుల జెండాతో కల్వకుంట్ల గడీల పాలనను కూల్చివేసి, ప్రతి హృదయాన్ని స్పృశిస్తూ పాలన సాగిస్తున్నామని పేర్కొన్నారు.

# పార్టీని వీడినా నష్టం లేదు

మొదటిపేజీ తరువాయి

నష్టపోయేది ఏమీ లేదని ఆయన తేల్చిచెప్పారు.

శుక్రవారం ఆయన మాట్లాడుతూ, "బీజేపీలో సిద్ధాంతం, క్రమశిక్షణ ముఖ్యం. పార్టీ కంటే ఏ ఒక్క నాయకుడూ గొప్ప కాదు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి" అని స్పష్టం చేశారు. పార్టీ నియమాలను ఉల్లంఘించినందుకు ఒకప్పుడు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన బల్ రాజ్ మధోక్‌ను సైతం సస్పెండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. పార్టీ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పునరుద్ఘాటించారు.



ఇటీవల గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్ర అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి తరుణంలో రామచంద్ర రావు వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

**కాంగ్రెస్ పార్టీపై విమర్శలు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సభపై కూడా ఆయన తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సభ కేవలం సామాజిక న్యాయాన్ని దెబ్బతీయడానికేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ ఒక అక్షయ పాత్రగా మారిపోయిందని రామచందర్ రావు వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో గ్యారెంటీలు, హామీల పేరుతో ఆర్భాటం చేసిన కాంగ్రెస్, వాటిని అమలు చేయడంలో మాత్రం విఫలమైందని దుయ్యబట్టారు. బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమే కాకుండా, ఎస్సీ, ఎస్టీలకు సంకెళ్లు వేసి ఇప్పుడు భీమ్ పేరుతో నాటకాలాడుతోందని ఆయన మండిపడ్డారు.

గతంలో ఎమర్జెన్సీ విధించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందని రామచందర్ రావు అన్నారు. 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' వంటి నినాదాలకు తూట్లు పొడిచి, న్యాయాన్ని, రాజ్యాంగ విలువలను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తోందని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

# ఫోను బాధ్యతనికి ఫోన్ అప్పగింత ఎస్సై నరేందర్

**ఆత్మకూరు మండలం పిఎస్ లో బాధితునికి అప్పగింత**

**ఆత్మకూరు,జులై 4,( సిద్దిపేట పవర్ ):**

గోపనపేట గ్రామము మరియు మదనాపూర్ మండలం కు చెందిన ఎరుకలి సవరన్నా, తండ్రి. బాలప్ప తేదీ. 27.06.2025 తన గ్రామం నుండి బాలకిష్టాపూర్కు తన బైక్ పై వెళ్లే క్రమంలో తన యొక్క ఫోన్ పోగొట్టుకోవడం జరిగిందని వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా ఈరోజు ఆత్మకూరు పోలీసులు సెయిర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ నీ గోపనపేట గ్రామంలో ట్రేస్ చేసి ఈరోజు అతనికి అప్పగించడం జరిగింది

ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేయడం ఏమనగా ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగిలించిన వెంటనే సెయిర్ పోర్టల్ లో తమ ఫోన్ యొక్క వివరాలు నమోదు చేయవలసిందిగా కోరడమైనది




# హైదరాబాద్‌కు మోదీ చేసింది శూన్యం

మొదటిపేజీ తరువాయి

విన్న తర్వాతనే విదేశీ వ్యవహారాలపై దృష్టి సారించాలని మోదీకి సూచించారు.

గతంలో అమెరికా బెదిరించినా ఇందిరా గాంధీ భయపడలేదని, కానీ ట్రంప్ ఫోన్ చేయగానే పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారని ఖర్గే ఆరోపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణ త్యాగం చేశారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ నుంచి ఒక్కరైనా దేశం కోసం ప్రాణాలను అర్పించారా అని ఆయన ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషితోనే అధికారంలోకి వచ్చిందని ఖర్గే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమష్టిగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించారని ప్రశంసించారు. కేసీఆర్ తన పాలనలో రైతులను, మహిళలను, నిరుద్యోగులను మోసం చేశారని ఆరోపించారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తోందని ఖర్గే తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో రూ. 8,200 కోట్లు జమ చేయడం, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. దేశంలోనే తొలిసారిగా కుల గణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం చట్టం తీసుకువస్తున్నామని ఆయన వెల్లడించారు.





# గోదావరి నీళ్లను దోపిడి చేస్తామంటే చూస్తూ ఊరుకుంటామా..?

- 20 ఏళ్ల క్రితమే ఆంధ్రప్రదేశ్ అక్రమ ప్రాజెక్టులపై పోరాటం ప్రారంభించాం..
- పోలవరం, పొతిరెడ్డిపాడు, పులిచింతల ప్రాజెక్టులకు వ్యతిరేకంగా రాజీనామా చేశాం..
- తెలంగాణ ప్రయోజనాలను దెబ్బ తీసే ఏ కుట్రనైనా బీఆర్ఎస్ క్షమించదు: హరీష్ రావు

**హైదరాబాద్ జూన్ 04(సిద్దిపేట పవర్):**

పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల లాంటి ఆంధ్రప్రదేశ్ అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20 ఏళ్ల క్రితం ఇదే రోజున (04/07/2005) మంత్రి పదవులకు రాజీనామాలు చేశామని మాజీ మంత్రి హరీష్ రావు గుర్తు చేశారు. కేసీఆర్ ఆదేశాలతోనే.. ఉమ్మడి రాష్ట్రంలోనే తెలంగాణ నీటి హక్కుల కోసం పదవులను గడ్డి పోచలుగా భావించి వదులుకున్నామని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో.. ఆంధ్రప్రదేశ్ సర్కార్ బనకచర్ల ప్రాజెక్టు పేరిట గోదావరి నీళ్ల దోపిడి చేస్తానంటే చూస్తూ ఊరుకుంటామా? అని మండిపడ్డారు. నాడైనా, నేడైనా తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బ తీసే ఏ కుట్రలనైనా బీఆర్ఎస్ పార్టీ సహించదు అని హరీష్ రావు వెల్లడించారు.

ఇక, పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు, పేగులు తెగే దాకా కొట్లాడుతామని బీఆర్ఎస్ నేత హరీష్ రావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరగకుండా కాపలా ఉంటాం.. కంటికి రెప్పలా ఉండి రాష్ట్రాన్ని కాపాడుకుంటాని చెప్పుకొచ్చారు. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే.. పొలిమేర దాకా తరిమికొడతాం.. ప్రాంతంవాడే ద్రోహం చేస్తే.. ప్రాణంతోనే పాతర వేస్తమని హరీష్ రావు రాసుకొచ్చారు.



# 2026 ఆగస్టులోపే నక్సల్స్ ను తుడిచిపెట్టేస్తాం..

- చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్ర్య కోసం ప్రాణాలు వదిలారు..
- ల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది..
- 2026 ఆగస్టులోపే నక్సల్స్ ను తుడిచిపెట్టేస్తాం: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

**హైదరాబాద్ జూన్ 04(సిద్దిపేట పవర్):**

చాలా మంది యోధులు చిన్న వయసులోనే స్వాతంత్ర్య కోసం ప్రాణాలు వదిలారు అని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్, అల్లూరి సీతారామరాజు వంటి వాళ్ళు ఎంతోమంది తమ ప్రాణాలు వదిలారు.. భారత స్వాభిమానం, తెలుగు రాష్ట్రాల గుర్తుగా నిలిచిపోయారు.. అల్లూరి కేవలం పోరాట యోధుడే కాదు ప్రజలు కోసం అన్ని కోల్పోయిన నాయకుడు గుర్తుకు వస్తాడు.. సాంస్కృతిక ఆత్మ భారతదేశాన్ని ఐక్యంగా ఉంచుతుంది.. అల్లూరి పేరు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కే కాదు దేశం మొత్తం గుర్తింపు ఉంది.. ఆడవుల నుంచి పుట్టిన పోరాటాలు ఇప్పటికీ గుర్తున్నాయి.. దశాబ్దాల పోరాటాలకు ఆయన మార్గదర్శనం చేశారు.. అడవుల్లో ఆయన పోరాటాలు బ్రిటిష్ వారిని వణికించాయి.. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తప్పనిసరి పరిస్థితుల్లో ఆయుధాలు ఎత్తాల్సి వచ్చింది అని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

ఇక, గిరిజనులపై, వారి భూమి పై ఆంక్షలు విధించారు అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. గౌరవంగా జీవించాదని అల్లూరి సీతారామరాజు పిలుపు ఇచ్చారు.. అల్లూరి సీతారామరాజు జీవించిన ప్రాంతాలను కేంద్రం అభివృద్ధి చేస్తుంది.. బాలికల చదువు కోసం పాఠశాల ల అభివృద్ధి జరుగుతుంది.. 108 సూర్య నమస్కారాలు కేవలం దేహం దారుఢ్యం కోసం కాదు.. మానసిక అభ్యున్నతికి ఉపయోగపడతాయి.. క్రమంగా అడవులు నక్సల్స్ కు అడ్డంగా మారాయి.. ఇప్పుడు నక్సల్స్ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతున్నాయి.. ఆగస్టు 2026లోపే నక్సల్స్ ను తుడిచి పెట్టేస్తాం.. నక్సల్స్ చేతిలో బంధీగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోంది.. వేగంగా గ్రోత్ కారిడార్లుగా అభివృద్ధి చెందుతున్నాయి.. కనీసం నెట్వర్క్ లేకపోయేది.. టీవీలు, ల్యాప్ టాప్ లు, మొబైల్ టవల్ లు కూడా లేకుండాపోయాయి.. 8 వేల టవర్లను ప్రారంభించేందుకు సిద్ధం గా ఉన్నాయని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

పహెల్గామ్ లో దాడి తరువాత ఆపరేషన్ సింధూర్ తో ధైర్యం, ధర్మం, ఖర్మను పరిచయం చేశామని రక్షణ శాఖా మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పుకొచ్చారు. రామాయణంలో హనుమంతుడు చేసిన పనే ఇప్పుడు మనం చేశాం.. మనల్ని ఎవరు చంపారో వారిని మాత్రమే చంపాం.. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే తగిన సమాధానం చెబుతాం.. న్యాయం అందిరికీ సమానం గా దక్కాలి.. జాతి నిర్మాణంలో గిరిజనుల పాత్ర మరువలేనిది.. ఆదివాసీలను సాధారణ జనజీవనంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.. 50, 000లకు పైగా ఆదివాసీ గ్రూపులను ఏర్పాటు చేశాం.. మొదటి సారి గిరిజన మహిళను రాష్ట్రపతి చేశాం.. అల్లూరి సీతారామరాజు సంకల్పాన్ని ప్రతి గ్రామం, ఇంటికి తీసుకుని వెళ్తామని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు.

# 50 ఏళ్లలో ఒక్క బీసీనైనా సీఎం చేశారా?

- రాష్ట్ర కేబినెట్ లో బీసీలకు తగినన్ని మంత్రి పదవులు ఇవ్వలేదని విమర్శ
- ఆరు గ్యారెంటీల అమలులో విఫలమయ్యారని మండిపాటు
- ప్రజలు బీజేపీవైపు మొగ్గు చూపుతున్నారని వ్యాఖ్య



**హైదరాబాద్ జూన్ 04(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ పార్టీ నిర్వహించ తలపెట్టిన సభపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ సభ పేరును 'సామాజిక అన్యాయ సమర భేరి'గా మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. ఏ అర్హతతో కాంగ్రెస్ పార్టీ సమర భేరి నిర్వహిస్తోందని ఆయన నిలదీశారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "50 ఏళ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీ నేతకైనా ప్రధాని పదవి ఇచ్చిందా? కనీసం ఒక్క బీసీనైనా ముఖ్యమంత్రిని చేసిందా?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు కేబినెట్‌లో ఎన్ని మంత్రి పదవులు కేటాయించారని ఆయన నిలదీశారు. పొన్నం ప్రభాకర్‌కు మంత్రి పదవి ఇవ్వడంతో బీసీల గొంతు వినిపిస్తోందని, అలాంటప్పుడు మిగతా బీసీలకు ఎందుకు అవకాశమివ్వలేదని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను కూడా అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలో యూరియా కొరత అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, ఇది చూసి ఓర్వలేకే కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కొరత పేరుతో డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే ఈ తరహా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రం అడిగిన దానికంటే అదనంగా యూరియా సరఫరా చేసేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని, ఈ వాస్తవాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలని ఆయన కోరారు.

# మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

- గాంధీ భవన్‌లో టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు
- రాష్ట్రంలో మళ్లీ 90 సీట్లతో అధికారంలోకి వస్తామని ధీమా
- సామాజిక న్యాయానికి కట్టుబడి పదవుల పంపిణీ జరిగిందని వెల్లడి
- స్థానిక ఎన్నికలే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' సభ
- సభకు హాజరుకానున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే



**హైదరాబాద్ జూన్ 04(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మళ్లీ 90 స్థానాల్లో గెలిచి అధికారం నిలబెట్టుకోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, దాంతోనే ప్రజల మద్దతు తమకు లభిస్తుందని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తుందని చెప్పడానికి పదవుల పంపణీనే నిదర్శనమని అన్నారు. అగ్రవర్ణ నేతకు ముఖ్యమంత్రి పదవి, బీసీ వర్గానికి చెందిన తనకు పీసీసీ అధ్యక్ష పదవి, నలుగురు దళితులకు మంత్రివర్గంలో స్థానం, మరో దళిత నేతకు స్పీకర్ పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని ఆయన వివరించారు.

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' పేరిట భారీ సభను నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. పార్టీ కొత్తగా పదవులు ఇచ్చిన నేతలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# గురుకుల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

**వీపనగండ్ల,జులై 04(సిద్దిపేట పవర్):** గురుకుల పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని వీపనగండ్ల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు గడ్డల రాము దయ్యపురాజు శుక్రవారం నాడు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి కలిసి వినతి పత్రం అందజేశారు. వీపనగండ్ల మండల కేంద్రంలో ఉన్న గురుకుల పాఠశాలను గతంలో కొత్తకోట మండలం అమ్మడబాకుల గ్రామంలో ప్రైవేట్ భవనంలో నిర్వహిస్తున్నారు. ఆ ప్రైవేట్ భవనంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని విద్యార్థులు సుమారు 540 విద్యార్థులు ఉన్నారని విద్యార్థులకు సరిపోయే వసతులు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారని వారు కలెక్టర్కు మొర్ర పెట్టుకున్నారు. ఇకనైనా విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.







## అరెస్టులు తప్పు, అవసరాలు తీర్చడం లేదు

**BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. గదరాజు చందు**

**చేర్యాల, జూలై 4 (సిద్దిపేట పవర్)**

విద్యార్థుల అవసరాల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విద్యార్థి నాయకులను అరెస్ట్ చేయడం అప్రజాస్వికమని BRSV రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు విమర్శించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు పొద్దునే విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు అని, ఈరోజు విద్యార్థుల కోసం జరిగే మీటింగ్ ను భంగం కలిగించారు అని తెలిపారు..మీరు ఎన్ని అక్రమ అరెస్టులు చేసిన జైల్లో బంధించిన విద్యార్థుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాము అని గదరాజు చందు ప్రభుత్వాన్ని హెచ్చరించారు..



## ధర్మాజీపేట పాఠశాలకు ఉజ్వల మొదాని పుట్టినరోజు సందర్భంగా ప్లేట్ల వితరణ కార్యక్రమం

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ 04 జూలై: ప్రతినిధి** మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ సిద్దిపేట అధ్యక్షులు లయన్ వినోద్ మొదాని సతీమణి ఉజ్వల మొదాని పుట్టినరోజును పురస్కరించుకొని పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినీవిద్యార్థులు 200 మందికి ప్లేట్లు వితరణ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ మహమ్మద్ సాదత్ అలీ తెలియజేశారు.ఈ పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చీకోటి చంద్రశేఖర్ సిద్దిపేట లయన్స్ క్లబ్ కోశాధికారి గారి ప్రోద్బలంతో దాత విద్యార్థులకు ప్లేట్లు వితరణ చేయుటకు ముందుకు వచ్చినట్లు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.ఇందుకు సహకరించిన చీకోటి చంద్రశేఖర్ ని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులందరూ ప్రశంసించారు. విద్యార్థినీ విద్యార్థులు దాతకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరబత్తిని సత్యనారాయణ లైన్ క్లబ్ జనరల్ సెక్రెటరీ,జోజి ఎక్స్ ప్రెసిడెంట్, రాజు బహదూర్ రెడ్డి కార్యవర్గ సభ్యులు,చీకోటి చంద్రశేఖర్ క్యాషియర్ మరియు ఉపాధ్యాయులు పల్లె శ్రీనివాస్ గౌడ్, కె వెంకట కృష్ణమాచారి, డి కృష్ణమూర్తి,ఆర్ శ్రీనివాస్ రెడ్డి, కె.శ్రీకాంత్,బి నరేష్,పి బాలకిషన్,ఆర్ పద్మావతి,ఎం అశోక్, పి శైలజ,ఎస్ దినేష్,బి రాజేందర్, సిఆర్పి టి.నవీన్ కుమార్, ఏ రేణుక పాల్గొన్నారు.



## కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు

**చేర్యాల, జూలై 4 (సిద్దిపేట పవర్)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 79 వర్ధంతిని పురస్కరించుకుని చేర్యాల పట్టణంలోని శుక్రవారం అంగడి బజార్ వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాడి చరిత్రలోనే రాక్తక్షరాలతో లిఖించిన అద్భుత సందర్భం అని అన్నారు. తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎదురొడ్డి రజాకారుల తుపాకి తూటాలకు నేల కొరిగిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు మీస సత్యనారాయణ, అందే బీరయ్య, అందె అశోక్, అందె నాని బాబు, శేవల్ల రాజయ్య, జంగిలి యాదగిరి, చెవిటి లింగం, కామల్ల అనిల్, ఈరి భూమయ్య, పోరండ్ల వెంకటేష్, కత్తుల భాస్కర్ రెడ్డి,గౌండ్ల శ్రీనివాస్, పెంద్యాల రాజు, సిద్దిరాం భద్రయ్య,అమరగొండ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై స్పందించిన కేటీఆర్



**సిద్దిపేట పవర్ హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ (KCR) ఆరోగ్య పరిస్థితిపై కేటీఆర్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. సాధారణ వైద్య పరీక్షల కోసం నిన్న సాయంత్రం ఆయన సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చేరారని తెలిపారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిలు పర్యవేక్షించేందుకు కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉండాలని వైద్యులు సూచించినట్టు చెప్పారు. ఎలాంటి తీవ్ర ఆరోగ్య సమస్యలు లేవని, వైటల్స్ అన్నీ సాధారణంగానే ఉన్నాయన్నారు. కేసీఆర్ క్షేమం గురించి ఆరాతీస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిస్తాం

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**

**కొమురవెల్లి జూలై 4: (సిద్దిపేట పవర్ ప్రతి నిధి)**

సిపిఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతిని కొమురవెల్లి మండల కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించడం జరిగింది అనంతరం తేలు ఇస్తారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రలో జూలై 4 అతి ముఖ్యమైన రోజు వీర తెలంగాణ సాయుధ పోరాటానికి అంకురార్పణ జరిగిన రోజు. వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్గి రవ్వ దొడ్డి కొమరయ్య అమరుడైన రోజు అమరత్వానికి 79 ఏళ్లు నిండుతున్న తెలంగాణ సాయిధ పోరాట స్ఫూర్తి నేటికీ రగులుతానే ఉంది 1946 నుండి 1951 వరకు జరిగిన సాయుధ పోరాటంలో భూమిలేని పేదలకు 30 లక్షల ఎకరాల భూమి పంచి తెలంగాణ పల్లెల నుండి దొరలను నిజాం రజాకార్లను తరిమిన చరిత్ర కమ్యూనిస్టులదనీ సాయుధ పోరాటంలో నిజాం రజాకర్ సైన్యాలకు పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడి 4,000 మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రాణ త్యాగాలు చేసి దున్నేవాడికే భూమి, ప్రజలను వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడం జరిగిందని అలాంటి త్యాగాల చరిత్రను ఇప్పుడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం బిజెపి నాయకులు తెలంగాణ పోరాటం ముస్లిం రాజుకు హిందూ ప్రజలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తున్నారని, తెలంగాణ ప్రజల పోరాట వారసత్వాన్ని అపహస్యం చేస్తున్నారని కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో పేదలకు కార్మికులకు రైతులకు ఒరిగిందేమీ లేదని ప్రజలకు మేలు చేయకపోగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న చట్టాలను అమలు చేయకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రజలను కార్మికులను గంపగుత్తాగా బానిసలుగా చేసే కుట్ర చేస్తున్నారని ప్రభుత్వ రంగాన్ని మొత్తం నిర్వీర్యం చేసి కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నాడని విద్యా వైద్యం ఉద్యోగం ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని నాటి ఎమర్జెన్సీ కి మించి నిర్బంధ ఖండా కొనసాగిస్తున్నాడని ఈ విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా విద్యా వైద్యం ఉద్యోగం కనీస వేతనాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మండల కార్యదర్శి తాడూరు రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద మండల నాయకులు వు ల్లంపల్లి సాయిలు తాడూరు మల్లేశం దాసరి చక్రపాణి తడకపెల్లి శ్రీనివాస్ నీల బిక్షపతి బాలరాజు బాలస్వామి కర్రోల ఎల్లయ్య రాజు ప్రశాంత్ బాబు సున్నం యాదగిరి సార్ల యాదయ్య ఆరుట్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు





## పల్లా ను కలిసిన ముస్త్యాల గ్రామస్థులు

- పల్లా ను కలిసిన ముస్త్యాల గ్రామస్థులు
- తాజా మాజీ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో పరామర్శ

**చేర్యాల, జూలై 4 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి బి.ఆర్.ఎస్ నాయకులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ను హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిశారు..ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచ్ పెడుతల ఎల్లారెడ్డి మాట్లాడుతూ మా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుందామని మా గ్రామ బి.ఆర్.ఎస్.నాయకులు అందరూ కలిసి రావడం జరిగింది అని తెలిపారు..ఈ సందర్భంగా పల్లా త్వరగా కోలుకోవాలని వారందరూ తెలిపారు..



## వెదజల్లే పద్ధతిలో వరి సాగు లాభదాయకం

**నంగునూర్ జూలై 4 (సిద్దిపేట పవర్)**

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలోని చల్లారం రాజశేఖర్ రెడ్డి రైతు క్షేత్రంలో వరి పంటలో నేరుగా వెదజల్లే పద్ధతి గురించి డెమో చేయడం జరిగింది. ఈ పద్ధతిలో వరి సాగుచేయడం వలన విత్తన మోతాదును మరియు కూలీల ఖర్చు కలిపి ఎకరాకు 60008000 వరకు ఆదా చేసుకోవచ్చునని కమ్యూనిటీ ఫెసిలిటేటర్ కే. భార్గవి తెలియజేసారు. అలాగే నూతన పద్దతులైన డ్రం సీడర్ మరియు పొడి దుక్కిలో యాంత్రిక మెట్ట వరి సాగు పద్ధతులను అవలంబించడం ద్వారా కూలీల ఖర్చు, విత్తన మోతాదు మరియు నీటి దుర్వినియోగాన్ని తగ్గించవచ్చునని తెలియజేసారు. అలాగే డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ద్వారా నంగనూరు మరియు కోహెడా మండలాల్లోని వరి రైతులకు డ్రం సీడర్ మరియు మల్టీ క్రాప్ ప్లాంటర్ మెషీన్ లను ఉంచితంగా అందుబాటులోకి తెచ్చామని తెలియజేస్తూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రామ మండల అధ్యక్షుల సమ్మేళన సభకు తరలివెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు

**నంగునూరు జూలై 04 (సిద్దిపేట పవర్)**

శుక్రవారం రోజు హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో మల్లికార్జున్ ఖర్గే ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల మరియు మండల అధ్యక్షుల సమ్మేళనంకు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ నుండి నర్మేట కాంగ్రెస్ కార్యకర్తలు బయలుదేరడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షులు మొతకాని కనకయ్య నంగునూర్ మండల కిషన్ సేల్ అధ్యక్షులు కొమ్మూరి రాజిరెడ్డి నర్మెట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గట్టు కిరణ్ నర్మెట్ట గ్రామ ఇందిరమ్మ కమిటీ అలాగే కార్యకర్తలు నర్సింలు, రాజిరెడ్డి, శంకరయ్య, వినోదు, యాదయ్య, పరశురాములు, దామోదర్, రామ్ రెడ్డి, రాజు చారి, సంతోష్ చారి, బాలకృష్ణ, శేఖర్, మహేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.





## నర్మెట లో ఘనంగా మొహరం వేడుకలు

**నంగునూరు జూలై 4 (సిద్దిపేట పవర్)**

శుక్రవారం రోజు నర్మెట లో మొహరం సందర్భంగా వీధుల్లో పీర్ల ను డప్పులు సప్పులతో పునకలతో ఊరేగించారు భక్తులు పీర్ల కు కుడుకలు దట్టీలు పూల దండలు వేసి మొక్కులు చెల్లించారు. ఈ మొహరం వేడుకలో అధిక సంఖ్యలో భక్తులు, భక్తులతో పాటు నిర్వకులు మోతకాని అశోక్ దమ్మకాపల్లి రాజు, వడ్లకొండ శ్రీనివాస్, గట్టు కిష్టయ్య, చేరియాల బాల్ నర్సింలు, శేఖర్, అరవింద్, బాబు, పర్శరాములు, రాజు పాల్గొన్నారు

## దుబ్బాకలోని ఆసుపత్రులపై ఆరోగ్య శాఖ మంత్రి వివక్ష: ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి:** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు రవాణా వ్యవస్థను మెరుగుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సిద్దిపేట జిల్లా భూంపల్లిలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ భక్తి వెంకటయ్యతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ, యాదవ సామాజిక భవన ప్రారంభం, ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ తరగతి గదులను వారు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మందులు అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దుబ్బాక నియోజకవర్గంలోని ఆసుపత్రులపై వివక్ష చూపిస్తున్నారని ఆరోపించారు. దుబ్బాక ఆర్టీసీ డిపోకు కాలపరిమితి ముగిసిన బస్సులతో పల్లె ప్రజలకు రవాణా వ్యవస్థను కల్పిస్తున్నారన్నారు. ఫిట్ నెస్ లేని బస్సులతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అసహనం వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ పాఠశాలల్లోనే గుణాత్మకమైన విద్య..**

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట భూంపల్లి ప్రాథమిక పాఠశాలలో వెంకటయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులను పలకరించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. గత విద్యా సంవత్సరం పాఠశాలలో 137 మంది విద్యార్థులు ఉంటే.. బడి బాట కార్యక్రమం కారణంగా ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య 164కు పెరగడం అభినందనీయమన్నారు.



## ఇందిరామ్మ ఇండ్లు కు భూమి పూజ చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి

**రాష్ట్ర యువజన ఉపాధ్యక్షురాలు తుంకుంటా కాంక్ష రెడ్డి**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :**

వర్గల్ మండలం మజీద్ పల్లి నెంటూరు నాచారం, గుంటిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో నిర్మాణనికి భూమి పూజ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంటా నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ లో ఇందిరమ్మ ఇండ్లు కాన్స్టెన్సీకి 3వేల ఇండ్లు తీసుకువచ్చారని అన్నారు. గజ్వేల్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ రాష్ట్రంలో ఏ ఒక్కరికి ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. ఎంతోమంది నిరుపేదలు పేద కుటుంబాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇండ్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తారని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఇండ్లు కూలగొట్టుకొని నరకయాతన అనుభవించారని అన్నారు. ప్రజలు ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ విలేజ్ ప్రెసిడెంట్ లింగ చెన్నయ్య మాజీ ఎంపిటిసి సుధాకర్ రావు లక్ష్మణ్ గౌడ్ ఎండి రహీం మాజీ సర్పంచ్ ఎండి మోసిన్ ఎండి పాషా, వి. స్వామీ జి. స్వామి , ఎండి ఖదీర్ కే భూషణం ఎం యాదగిరి జే.స్వామి, పి నరేష్ ఎండి బాషిత్, జి స్వామి, ఎండి షకీల్కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పామాయిల్ పంటతో అధిక దిగుబడి

**మాజీ జెడ్పి చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూలై 04** పామాయిల్ తోటలో తొలిసారి గెల కోయడం సంతోషంగా ఉందని మాజీ జెడ్పి చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు.. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం లోని చంద్లపూర్ గ్రామంలో మొదటి సాగు పామాయిల్ గెలని కోసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం, అశ్వరావుపేటలో పండించిన పామాయిల్ తోటని తెలంగాణలోని ప్రతి రైతు రాష్ట్ర నలుమూలలో పండించాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి హరీష్ రావు రైతులను ప్రోత్సహించి సబ్సిల్ ఇచ్చి ఎన్నో రకాలుగా డ్రిప్ ఇచ్చి రైతులందరికీ మాములు తోటలు పెట్టడం జరిగిందని. కొన్ని వేల ఎకరాల్లో తెలంగాణలో సాగు జరుగుతుందని తెలిపారు.. దీనివలన మన తెలంగాణకు పామ్ ఆయిల్ నూనె ఇతర రాష్ట్రాలు ఇతర దేశాల నుంచి రాకుండా మనమే పండించి మనం ఆరోగ్యంగా ఉండాలని కెసిఆర్, హరీష్ రావు కృషి సంకల్పంతో ప్రాజెక్టులు నిర్మించి రైతులకు నీళ్లు, ఉచిత కరెంటు, ఫర్టిలైజర్స్ ఉచితంగా ఇచ్చి పంటలను కాపాడి రైతులకు ఎంతో మేలు చేసి దీనికి పెట్టుబడి కూడా రైతుబంధు ఇచ్చి అందరు సాయం చేశారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురగని చంద్రకళ రవి, రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగం, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, మిద్దెల భాస్కర్ ,పురముల సాయి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..





# ఖర్గే సభకు తరలిన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు

- **దేశం మొత్తం కాంగ్రెస్ వైపు చూస్తోంది**
- **పూజల హరికృష్ణ , అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన నాయకులు కార్యకర్తలు**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూలై 04 :**

భారతదేశం మొత్తం కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ అధికారంలోకి తీసుకొచ్చే విధంగా చూస్తున్నారు అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సభను విజయవంతం చేసేందుకు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయకపోవడంతో విసిగిపోయి కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనించి విసుగు చెందుతున్నారు అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలు ఆలోచిస్తున్నారన్నారు .రాష్ట్రంలో త్వరలోనే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మల యాదగిరి ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మల్లన్నను దర్శించుకున్న ఖమ్మం జిల్లా ఏసిపి మహేష్

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి జూలై 4**

కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి క్షేత్రానికి వచ్చిన ఖమ్మం జిల్లాACP మహేష్ స్వామివారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసుకున్నారు ఈ సందర్భంగా ఆలయ వర్గాలు స్వామివారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందించారు



## రామంచ బడి కార్యక్రమాలు అందరికీ ఆదర్శం

- **విద్యార్థుల అవసరాలకు దాతలు చేయుత**
- **నెంబర్ వన్ రామంచ పాఠశాల**
- **ఎంఈఓ సత్తు యాదవ రెడ్డి**

**సిద్దిపేట పవర్ చిన్నకోడూరు, జూలై 4:**

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు దాతల సహాయంతో విద్యార్థుల అవసరాలు తీరుస్తూ రామంచ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు. దాత బజ్జూరి ప్రేమలత ప్రభాకర్ ల 15 వేల ఆర్థిక సహాయంతో 95 మందికి స్కూల్ బ్యాగులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకిత భావం.. దాతల సహకారం.. తల్లిదండ్రుల తోడ్పాటు అభినందనీయమన్నారు. రామంచ పాఠశాలలో అమలు చేస్తున్న కార్యక్రమాలను ఇతర పాఠశాలల వారు స్ఫూర్తిగా తీసుకొని ఆయా పాఠశాలలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిల్లలకు మేలు జరిగేలా స్కూలు బాగుపడేలా రామంచలో నేను వచ్చిన ప్రతిసారి ఏదో ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. పాఠశాల విద్యార్థుల అవసరాలు తీర్చేందుకు రామంచ ఉపాధ్యాయులు ఎవరికి అయితే దాతృత్వ హృదయం ఉందో వారిని సంప్రదించి వారిచే సమస్యల పరిష్కారానికి కార్యక్రమాలను నిర్వహించడం శుభసూచికమన్నారు. రామంచ పాఠశాల జిల్లాలో కొన్ని ఉత్తమమైన పాఠశాలల్లో ఒకటిగా నిలుస్తుంది అన్నారు. పాఠశాలలో సమస్యలు పరిష్కరిస్తూనే బడి ఆవరణలో వంద పండ్ల మొక్కలు నాటి బడి తోట ను సైతం అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. దాతలు అందిస్తున్న చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని వారి ఆకాంక్షలు సాఫల్యం చేయాలన్నారు. రెండు పర్యాయాలు విద్యార్థులకు 45 వేల స్కూల్ బ్యాగులను అందించిన దాతలు బజ్జూరి ప్రమీల ప్రభాకర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పాఠశాలలోని ప్రీ ప్రైమరీ తరగతిని సందర్శించి విద్యార్థులతో మమేకమయ్యారు. వాళ్లు చాలా ఆవరణలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలోని కౌశిక్ అనే విద్యార్థి తండ్రి పరశురాములు జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులందరికీ చికెన్ వంటకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అబ్దుల్లా షరీఫ్, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ ప్రేమలత, భారతమ్మ, ఉపాధ్యాయులు వై.వి. సురేష్ కుమార్, వరప్రసాద్, యాదయ్య, లలిత, సునీత, నాగమణి, వాణి తదితరులు పాల్గొన్నారు.








## సిద్దిపేట లో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.

**జిఎంపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆలేటి యాదగిరి డిమాండ్.**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూలై 04**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం( GMPS ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో దొడ్డు కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు .ఈ సందర్భంగా తెలంగాణ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ సంస్థానంలో నాడు భూమి కోసం బుక్కి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నే వాడికి భూమి కావాలని రజకార్ల ఆగడాలకు సాగిన పోరాటంలో దొడ్డి కొమురయ్య అగ్రభాగాన నిలబడి దొరల తుపాకీ గుండ్ల కు నేలకొరిగాడని, తెలంగాణ సాయుధ పోరాటంలో అమరత్వం పొందడానీ తెలంగాణ సాయుధ పోరాటం అగ్ని అగ్నికిల ఎగసి పడిందని అన్నారు. అలాగే దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రాష్ట్రంలో అనేక ఉద్యమాలు జయ ప్రదమైనయని తెలంగాణ మలిదశ కూడా అదే స్ఫూర్తితో పోరాటాన్ని రగిలించిందనన్నారు. పోరాట యోధుని విగ్రహం సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేయకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి సిద్దిపేట పట్టణంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిండ్ల రేవంత్, సర్పంచుల ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఆలేటి రజిత,మామిండ్ల రాము,మల్లేశం, మామిండ్ల రాము ఆవుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల్లేక బాధ!

**సిద్దిపేట పవర్ నర్సాపూర్:**

రోడ్లు సరిగా లేవని.. తమ పరిధి కాదని.. బస్సుల కొరతను సాకుగా చూపుతూ ఆర్టీసీ ఆయా మార్గాల్లోని సర్వీసులను గతేడాది రద్దు చేసింది. మరి కొన్ని మార్గాల్లో ఉన్నవాటితోనే నెట్టుకొస్తోంది. దీంతో ప్రయాణికులు, విద్యార్థులకు ప్రైవేటు వాహనాలే దిక్కవుతున్నాయి.

**అన్నీ పల్లెవెలుగులే..**

నర్సాపూర్ బస్ డిపోలో మొత్తం 31 పల్లె వెలుగు బస్సులే ఉన్నాయి. ఇందులో 28 ఆర్టీసీ, 3 అద్దెవి ఉన్నాయి. ఒక్క ఎక్స్‌ప్రెస్ కేటాయించలేదు. ఇతర డిపోల నుంచి నడిచే బస్సులను సైతం రద్దు చేశారు. దీంతో ప్రయాణికులకు ఇక్కడి బస్సులే ఆధారమయ్యాయి. ఆర్టీసీ మాత్రం ఆర్టీసీ సర్వీసులనే ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి అదనంగా ఛార్జీలు వసూలు చేయడంపై ప్రయాణికుల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. త్వరలో 5 ఎక్స్‌ప్రెస్‌లు రానున్నట్లు తెలిసింది.

**ఈ మార్గాల్లో కొరత తీవ్రం**

పాత బస్సుల స్థానంలో కొత్తగా 11 వచ్చాయి. ప్రధానంగా నర్సాపూర్ వయా కొండాపూర్ నత్నాయిపల్లి, పలుగు పోచమ్మ మీదుగా పటాన్‌చెరు వరకు మూడు నడిచేవి. ఈ మార్గంలో రోడ్డు సరిగా లేదని ఆరునెలలుగా నడపడం మానేశారు. వెంటనే పునరుద్ధరించాలని ఆయా గ్రామాల ప్రజలతో భాజపా నాయకులు ఇటీవల ఆందోళనకు దిగారు.

**ఉన్నత చదువులకు స్వస్తి**

పటాన్‌చెరుకు(30 కి.మీ.) వెళ్లడానికి బస్సుల్లేక కొందరు విద్యార్థులు ఉన్నత చదువులకు స్వస్తి పలికారు. రహదారి నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులున్నాయి. పలుమార్లు పీఆర్ అధికారులు టెండర్లు పిలిచి గుత్తేదారుకు కేటాయించినా బిల్లులు రావడం లేదని ముందుకు రావడం లేదు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చినా ఆర్టీసీ అధికారులు బస్సులు నడపడానికి ససేమిరా అంటున్నారు. ప్రస్తుతానికి అవంచ మార్గంలో పటాన్‌చెరుకు ఒక బస్సు మాత్రమే నడుపుతున్నారు. మిగతా రెండింటిని బాలానగర్ మార్గంలో తిప్పుతున్నారు. జక్కపల్లి మార్గంలో మరో బస్సును కేటాయించాలని కోరుతున్నారు.





## ఎల్బీ స్టేడియంలో గ్రామ శాఖ అధ్యక్షుల సమ్మేళనానికి తరలి వెళ్లిన గ్రామ శాఖ అధ్యక్షులు

**సిద్దిపేట పవర్ హైదరాబాద్ జూలై 4**

ఎల్బీ స్టేడియం కి చేరుకున్న చేర్యాల మండల పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు తరలి వెళ్లారు

## సిగాచి మృతులకు కొవ్వత్తులతో నివాళి

**సిద్దిపేట పవర్ జిన్నారం, జూలై 4:** పాశమైలారం పారిశామికవాడలోని సిగాచి పరిశమ పేలుడు ఘటనలో మృతిచెందిన కార్మికులకు నివాళులర్పిస్తూ బొల్లారం మున్సిపాలిటీలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ చౌరస్తా నుంచి పాత హనుమాన్ ఆలయం వరకు సంఘ సేవకులు ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

విషాదకరమైన ఈ సంఘటనలో మృతి చెందిన 39 మంది కార్మికులకు కొవ్వొత్తులతో నివాళులు ఘటించారు. మృతుల కుటుంబీకులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాధించాలని సంతాపాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మున్సిపల్ వాసులు పాల్గొన్నారు.



## మల్లన్న ఆలయం వద్ద 50 గదల సత్రం నిర్మాణాన్ని పరిశీలించిన కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి జూలై 4**

దేవాలయం వద్ద నిర్మిస్తున్న 50 గదుల సత్రం నిర్మాణ పనులు పరిశీలించిన కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ గారు పంచాయతీరాజ్ డి ... ఆలయ సూపరిడెంట్ సురేందర్ రెడ్డి ఏఈ భాస్కర రావు ఉన్నారు ఈ ఓ గారు మాట్లాడుతూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఈ సంవత్సరం జాతర వరకు మొత్తం వినియోగంలోకి తేవాలని



## రవీంద్ర భారతిలో రోశయ్య జయంతి ఉత్సవాలు

**సిద్దిపేట పవర్ , సిద్దిపేట బ్యూరో :** రవీంద్ర భారతిలో మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకల్లో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్,శ్రీధర్ బాబు ,జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మేయర్ గద్వాల విజయ లక్ష్మీ ,కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ ఇతర ముఖ్య నేతలు రోశయ్య గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన స్పీకర్ , మండలి చైర్మన్,మంత్రులు రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య గారి ఫోటో గ్యాలరీ ని పరిశీలించిన మంత్రులు..

